
# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు
# మహర్దశ




**జగిత్యాల, –నవభూమి:** జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు మహర్దశ పట్టుకుంది. తాజాగా యూనివర్సిటీ గ్రాంట్స్ క మిషన్ (యూజీసీ) జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా స్వయం ప్రతిపత్తి హెూ దాతో ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. రానున్న పదేళ్ల పాటు అటా నమస్ హెూదా కొనసాగుతుందని యూజీసీ ఉత్తర్వులో పేర్కొంది. మినీ విశ్వ విద్యాలయంగా రూపుదిద్దుకోనుంది. దీనికి తోడు పీఎం ఉషా పథ కం ద్వారా కళాశాల నూతన భవన నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 5 కోట్లు మంజూరు చేయడంతో మరింత అభివృద్ధి ఖాయమైంది. సంబంధిత నిధులతో పనులు ప్రారంభించడానికి అనుగుణంగా ఇప్పటికే టెండర్ల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. దీంతో కళాశాల అభివృద్ధి గణనీయంగా మెరుగుపడే అవకాశాలు ఉంటాయి. విశ్వవిద్యాలయం సిల బస్‌ను పాక్షికంగా మార్చుకునే వెసులు బాటు ఉంటుంది. 1998లో కళాశాల ఏర్పాటై దినదినాభివృద్ధి...ప్రస్తుతం జిల్లా కేంద్రమైన జగిత్యాలలో 1998లో మహిళా డిగ్రీ కళా శాల ఏర్పాటైంది. సుమారు రెండున్నర ఎకరాల్లో 30 గదులతో కళాశాల నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలలో వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు ప్రవేశాలు పొందుతుంటారు. ఇటీవల బీప్లస్ ప్లస్, న్యాక్ గుర్తింపు పొం దింది. కళాశాలలో డిజిటల్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ, జిమ్, టీఎస్‌కేసీ సెం టర్ తదితర వసతులున్నాయి. ప్రస్తుతం కళాశాలలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న బీఏ, బీ కాం కంప్యూటర్స్, బీకాం కామర్స్, బీఎస్సీ, బీజడ్సీ, బీజడ్సీ కంప్యూటర్, ఎంపీసీఎస్ తదితర 6 కోర్సుల్లో 38 మంది అధ్యాపకులు బోధన చేస్తున్నా రు. ఇటీవల న్యాక్ బృందం కళాశాలను పరిశీలించి ఇచ్చిన గ్రేడ్ ప్రకారం యూజీసీ పదేళ్ల పాటు స్వయం ప్రతిపత్తి హెూదా (అటానమస్)ను కల్పి స్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మినీ యూనివర్సిటీగా...కళాశాలకు అటానమస్ దక్కడంతో మహిళా డిగ్రీ కళాశాల మినీ యూనివర్సిటీగా మారనుంది. పాఠ్యాంశాల తయారీలో మార్పులు, చేర్పు లు, పరీక్షల నిర్వహణ అంతా కళాశాలలోనే నిర్వహించనున్నారు. ఇప్ప టివరకు యూనివర్సిటీపై ఆధారపడి పరీక్షలు నిర్వహించాల్సి ఉండేది. ఇక కళాశాలలో కొత్త కోర్సులు ప్రారంభం, ఫీజుల నియంత్రణ, వంటి నిర్ణ యాలు తీసుకునే వెసులు బాటు ఉంది. యూనివర్సిటీకి ప్రతీ యేటా చెల్లించే లక్షలాది రూపాయల ఫీజులు కళాశాలకు దక్కనుండడంతో మ రింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంది. యూజీసీ నిబంధనల ప్రకారం బోధన సాగనుంది. స్వయం ప్రతిపత్తి కళాశాలలో బోధన పద్ధతులు ప్ర త్యేకంగా ఉండాల్సి ఉంది. ఈ విషయంలో అధ్యాపక బృందం బోధన వి ధానంలో తులనాత్మకంగా పరిశీలన జరిపి పలు మార్పులు చేయ నున్నారు. పరీక్షల విభాగానికి కసరత్తు...స్వయం ప్రతిపత్తి గల కళాశాల సొంత పరీక్షల విభాగం కలిగియుం డాలి. పరీక్షల విభాగం, పరీక్షల నియంత్రణ అధికారి ఏర్పాటు, ఇక నుంచి సొంతంగా ప్రశ్నపత్ర రూపకల్ప, పరీక్షల నిర్వహణ, పరీక్ష జవాబు ప త్రాల స్పాట్ వాల్యూయేషన్, ఫలితాల ప్రకటన వంటివి పరీక్షల విభాగం నిర్వహించాల్సి ఉంది. అందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. మె మోల ముద్రణ కూడా కళాశాల ఆధ్వర్యంలోనే జరగనుంది. మూల్యాంకన విధానంలో అర్హత పరీక్షకు 30 మార్కులు, రాత పరీక్షకు 70 మార్కులు కేటాయించనున్నారు. కమిటీల ఏర్పాటు..కళాశాలకు అటానమస్ హెూదా దక్కడంతో అభివృద్ధికి అవసరమైన ప్ర త్యేక కమిటీలు ఏర్పాటు కానున్నాయి. కళాశాల అవసరాలకు అనుగుణం గా గవర్నింగ్ బాడీ, అకాడమిక్ కౌన్సిల్, ఫైనాన్స్ కమిటీ, ప్రతీ సబ్జెక్టులో బోర్డ్ ఆఫ్ స్టడీస్ తదితర కమిటీలు ఏర్పాటు కానున్నాయి. ఈ కమిటీ నిర్ణీత వ్యవధుల్లో సమావేశాలను నిర్వహించి కీలకంగా చోటుచేసుకోవా ల్సిన మార్పులపై చర్చించి సలహాలు, సూచనలు ఇవ్వనున్నాయి. నిధులు మంజూరు...జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు పీఎం ఉషా పథకం కింద రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఆ నిధులతో ప్రత్యేకంగా నూతన భవనం నిర్మాణం జరగనుంది. కళాశాల నూతన భవన నిర్మాణ నమూనాను ఇప్పటికే రూపొందించారు. రూ. 5 కోట్ల నిధులతో చేపటనున్న పనులకు టెండర్ల ప్రక్రియను అధికా రులు పూర్తి చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కు మార్ ప్రత్యేక శ్రద్ధతో సంబంధిత నిధులతో చేపట్టాల్సిన పనులను గు ర్తించడం, టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడం, పనులు ప్రారంభించడంపై దృష్టి సారించారు. కళాశాలకు ప్రత్యేక గుర్తింపు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అటానమస్ హెూదాతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దీంతో కళాశాలలో అనేక మార్పులు చోటు చే సుకోనున్నాయి. విద్యార్థులకు అవసరమైన మరిన్ని కోర్సుల నిర్వహణ, పరీ క్షలు నిర్వహించడం నుంచి మొదలుకొని మెమోలు జారీ చేయడం వరకు ఇక్కడే జరగనుంది. దీనికి తోడు రూ. 5 కోట్ల పీఎం ఉషా పథకం నిధులు రావడంతో అభివృద్ధి పరుగులు పెట్టనుంది. అన్ని వర్గాల సహకారాలతో..డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, ప్రిన్సిపాల్, జగిత్యాల అన్ని వర్గాల సంపూర్ణ సహాయ సహకారాలతో కళాశాలను అభివృద్ధి చేయడం, అద్భుతమైన ఫలితాలు సాధించడంపై దృష్టి సారించాము. అ ధ్యాపక బృందతో పాటు ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు, వి ద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఇలా అన్ని వర్గాల సహకారాలను తీసుకుం టూ ముందుకు వెళ్తున్నాము. కళాశాలకు అటానమస్ హెూదా రావడం, పీఎం ఉషా పథకం కింద రూ. 5 కోట్లు మంజూరు కావడం సంతోషదాయకం.



నవభూమి
కరీంనగర్
అనుబంధం
15 సెప్టెంబర్,2024 ఆదివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

## గణేశ్ నిమజ్జనోత్సవాలకు
# విస్తృత ఏర్పాట్లు

**కరీంనగర్ –నవభూమి:** నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నగరపాలక సంస్థ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సోమవారం గణేశ్ నిమజ్జనోత్సవాలను శాంతియుతంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఎల్ఎండి, ఎస్సారెస్పీ, కొత్తపల్లి చెరువు అలుగుపారుతున్నందున పోలీసు, నగరపాలక సంస్థ పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. నగరంలోని 60 డివిజన్లలో ఏర్పాటు చేసిన మూడు వేలకుపైగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్, మానకొండూర్, కొత్తపల్లి చెరువుల వద్ద అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మికిరణ్ నిమజ్జనం చేసే ప్రాంతాలను సందర్శించి పలు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ చాహత్ బాజ్‌పాయి అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. టవర్‌సర్కిల్, మంకమ్మతోట రాంనగర్, కొత్తపల్లి, మానకొండూర్ వద్ద స్వాగత వేదికలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద భారీ క్రేన్లు నగరంలో 1000 నుంచి 1500కు పైగా భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడంతో వాటిని నిమజ్జనం చేసేందుకు నిమజ్జనం పాయింట్ల వద్ద భారీ క్రేన్లను అందుబాటులో ఉంచేందుకు నగరపాలక సంస్థ గతంలో కొనుగోలు చేసిన యంత్రాలను సిద్ధం చేస్తున్నది. చింతకుంట కెనాల్, మానకొండూర్, కొత్తపల్లి చెరువుల వద్ద ఇరువైపులా హైమాస్ట్ లైట్లను, జనరేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు బారికేడింగ్‌తో పాటు గజ ఈతగాళ్ళను, డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విగ్రహాలను తరలించే వాహనాలను పార్కింగ్ చేసి క్యూ పద్ధతిలో విగ్రహాలను నిమ్జనం చేసేందుకు మైదానాలు ఏర్పాటు చేసి లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. మూడు చోట్ల స్వాగత వేదికలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నామని మేయర్ సునీల్‌రావు అన్నారు. మూడు వేలకుపైగా ఏర్పాటుచేసిన విగ్రహాల్లో సగానికిపైగా భారీ ఎత్తులో ఉన్నందున వాటిని నిమజ్జనం చేసేందుకు కొత్తపల్లి చెరువు, చింతకుంట ఎస్సారెస్పీ కాలువ, మానకొండూరు చెరువు వద్ద భారీ క్రేయిన్లను, లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చెరువులు, కాలువల్లో భారీగా నీరుచి ఉన్నందున ఎలాంటి ప్రమాదాలుజరుగకుండా డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్ళు, ఫైర్‌సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. పోలీసు, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మూడు చోట్ల స్వాగత వేదికలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సోమవారం జరిగే నిమజ్జనోత్సవాలకు ఆలోగా పనులు పూర్తయ్యేలా అధికారులను ఆదేశించామని తెలిపారు.



## నైపుణ్య శిక్షణ.. భవితకు నిచ్చెన

**పెద్దపల్లి –నవభూమి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎప్‌సెట్, నీట్ ప్రవేశ పరీక్షలో తడబడుతున్నారు.సరైన శిక్షణ, నైపుణ్యం లేక సీట్లు పొందలేకపోతున్నారు. ఈ క్రమంలో సర్కారు కళాశాలల్లోని విద్యార్థుల ఇంజినీరింగ్, వైద్యవిద్య కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఎప్‌సెట్, నీట్, జేఈఈలో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. రోజువారీగా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు విద్యార్థుల భవితకు బాటలు పడుతున్నాయి. జిల్లాలో 14 ప్రభుత్వ కళాశాలల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ అమలవుతోంది.పేదలకు వరం గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది విద్యార్థులు ఎప్‌సెట్, జేఈఈ, నీట్‌లో శిక్షణ తీసుకునేందుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంగా మారుతున్నాయి. సర్కారు కళాశాలల్లో ఇంటర్ కోర్సు చదువుతూనే, మరోవైపు శిక్షణ పొందడం వల్ల ఎంపీపీ, బైపీసీ విద్యార్థులకు వరం కానుంది. సర్కారు కళాశాలల్లోని విద్యార్థులకు ఈ ఏడాది ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో వందలాది మందికి మేలు చేకూరనుంది. శిక్షణ కేంద్రాలకు వెళ్లకుండా అత్యుత్తమ నైపుణ్య మెలకులవలు నేర్చుకుంటున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉన్నత చదువుల వైపు అడుగులు పడనున్నాయి.శిక్షణ సాగుతుందిలా..ప్రభుత్వ కళాశాలల్లో సమయానుకూలంగా ఎప్‌సెట్, జేఈఈ, నీట్‌లపై శిక్షణ ఇస్తున్నారు.విద్యార్థులను కేటగిరీల వారీగా విభజించి సందేహాలను తొలగిస్తున్నారు.కొన్ని చోట్ల ప్రత్యేక విద్యా సామగ్రిని కొనుగోలు చేసి బోధిస్తున్నారు.వెనకబడిన విద్యార్థులను దత్తత తీసుకుని శిక్షణ అందిస్తున్నారు.

## గుడి చెరువును కబళిస్తున్న అక్రమార్కులు

**వేములవాడ –నవభూమి:** వీఐపీ రోడ్డులో ఇళ్ల మధ్య హద్దు సిమెంట్ దిమ్మె ఆధ్యాత్మిక పట్టణమైన వేములవాడలోని గుడి చెరువును యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు.చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్)లో మట్టిని నింపుతూ ఆక్రమణలకు తెర తీస్తున్నారు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రోజు రోజుకు అక్రమ నిర్మాణాల సంఖ్య పెరిగిపోతోంది.పట్టణంలో గుడి చెరువుకు ఆనుకొని ఉన్న శ్యామకుంట, భగవంతరావునగర్, చెక్కపల్లి రోడ్డు ప్రాంతాల్లోని ఎఫ్‌టీఎల్‌లో భవనాలు కడుతున్నారు. ఎఫ్‌టీఎల్ అని తెలిసినప్పటికీ పురపాలక సంఘం అధికారులు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ప్రహరీలు, రాతి ఖనీలు ఏర్పాటు చేస్తున్నారు. కొందరు ఏకంగా జీ ప్లస్ త్రి వరకు భవనాలను నిర్మించారు. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ఆక్రమణలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది.భగవంతరావునగర్‌లోని ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో నిర్మాణాలు గతంలో గుడి చెరువును రెవెన్యూ అధికారులు సర్వే చేసి కొలతలు వేశారు. దీని విస్తీర్ణం ఏ మేరకు ఉందనేది గుర్తించారు. ఎఫ్‌టీఎల్‌కు అనుగుణంగా సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అక్కడక్కడ ఇవి ఉన్నాయి. చాలా చోట్ల వీటిని తొలగించి ఎఫ్‌టీఎల్‌లో భవనాలు, ప్రహరీలు, షెడ్ల నిర్మాణాలు వంటివి పెద్ద ఎత్తున చేపట్టారు.కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఆయా ప్రాంతాల్లోని ప్లాట్లు, ఇళ్లను అమాయక ప్రజలకు అంటగట్టి సొమ్ము చేసుకున్నారు.వేములవాడ గ్రామ, నగర పంచాయతీలుగా ఉన్నప్పుడే కాకుండా పురపాలక సంఘంగా మారిన తరవాత కూడా ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరిగినట్లు తెలుస్తోంది.వేములవాడ పట్టణం క్రమంగా అభివృద్ధి చెందుతుండటంతో స్థలాలకు బాగా డిమాండ్ పెరిగింది. ఇదే అదనుగా గుడి చెరువు ఎఫ్‌టీఎల్‌లో కబ్జాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని పట్టణవాసులు పలువురు కోరుతున్నారు.



# ప్రాణాలు పోతున్నాయి?



**సారంగాపూర్ –నవభూమి:** సారంగాపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు జిల్లాలో తీవ్ర జ్వరాలతో బాధపడుతూ పలువురు మృత్యువాత పడుతున్నారు.జిల్లా వైద్యశాఖ ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ ప్రాణాలు పోతున్నాయి. జిల్లా వ్యాప్తంగా కేవలం ప్రభుత్వ ఆస్పత్రులలో 233 డెంగీ పాజిటివ్ కేసులు నిర్ధారణ కాగా ప్రైవేట్ ఆస్పత్రులలో అనేకం ఉండగా పలువురు మృతి చెందారు. ఇప్పటికే ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 2.60 లక్షల ఇళ్లను 9 సార్లు ఇంటింటి సర్వే చేపట్టారు. సర్వేలో 57,972 మంది తీవ్ర జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్య సేవలు అందించారు. అంతేకాకుండా 5.53 లక్షల కుండీలు, టైర్లు ఇతర సామగ్రిలలో ఉన్న నిలువ నీటిని తొలగించారు. 20 వేల కుండీలు, సామగ్రిలలో నిలువ ఉన్న నీటిలో లార్వాలు ఉన్నట్లు గుర్తించి అవగాహన కల్పించారు.జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని సిబ్బందికి తక్షణ డెంగీ నిర్ధారణ కోసం 13,200 ర్యాపిడ్ కిట్స్ అందించి పరీక్షలు చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 24,792 మందికి డెంగీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 233 మందికి పాజిటివ్‌గా తేలింది. జిల్లాలో 240 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి, మందులు అందజేశారు. 93 వసతి గృహాల్లో ఆల్ఫా సైఫర్ మెత్రిన్ ద్రావణాన్ని, 744 మంది ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాల్లో టీమోపాస్ ద్రావణాన్ని మురుగు కాలువలో పిచికారీ చేయించారు. డెంగీ పాజిటివ్ నిర్ధారణ అయిన రోగుల చుట్టుపక్కన ఉన్న 12,654 ఇళ్ల చుట్టూ పైరెత్రం అనే ద్రావణాన్ని పిచికారీ చేసి, డెంగీ నివారణకు చర్యలు చేపట్టినప్పటికీ జ్వరాలు అదుపులోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మృతుల్లో యువతీ, యువకులు కూడా ఉండడం సకాలంలో వైద్యం చేయించుకోకుండా నిర్లక్ష్యం చేయడమే ప్రధాన కారణమని వైద్యులు పేర్కొంటున్నారు.నిర్లక్ష్యంతోనే మరణాలు జ్వరం వచ్చిన వెంటనే స్థానికంగా మందులు వాడుతూ నిర్లక్ష్యం చేయడంతో రోగి బలహీనంగా మారడంతో ఇతర వ్యాధులు సంక్రమిస్తున్నాయి. దీనిద్వారా రోగిలో వ్యాధి నిరోధకత క్షీణించి మరణాలకు దారితీస్తుంది. జ్వరం రాగానే వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రులలో వివిధ రకాల పరీక్షలు చేయించుకుంటే రోగ నిర్ధారణ జరిగి మందులు అందించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా మధుమేహం, రక్తపోటు ఉన్నవారు వారు వాడే మందులను నిలిపివేయకుండా వేసుకోవాలి. ముందుగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి.

# లీకేజీలుతో తాగునీరు కలుషితం



**సిరిసిల్ల –నవభూమి:** జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. కొన్ని చోట్ల పైపులైన్లు లీకేజీ కావడంతో కలుషితమవుతుంది.దీంతో ఆ నీటిని తాగిన వారు వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. మరికొన్ని చోట్ల వృథాగా పోతుంది. అయినా అధికారులు స్పందించిన దాఖలాలు లేవు.సిరిసిల్లలో నివాస గృహాలతోపాటు పట్టణ జనాభా క్రమంగా పెరుగుతోంది. అయితే అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు సమకూర్చడం లేదు. ముఖ్యంగా తాగు నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. శివారు ప్రాంతాల్లోని కాలనీవాసులకు మిషన్ భగీరథ నీరు అందడం లేదు. మరోవైపు పైప్‌లైన్ లీకేజీ అవుతుంది. వానాకాలం కావడంతో కలుషితమవుతుంది. దీనిని తాగడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.పైపులైను నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల తరచూ పలుచోట్ల పగులుతున్నాయి.నల్లాలకు మూతలు లేకపోవడంతో చాలా ప్రాంతాల్లో వృథాగా పోతుంది.చంద్రంపేటలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ ఎక్కడెక్కడ అంటే...సిరిసిల్ల– కామారెడ్డి, సిద్దిపేట, కరీంనగర్ ప్రధాన రహదారుల వెంట ఉన్న ప్రధాన పైప్‌లైన్‌లు లీకేజీ అవుతున్నాయి.పైప్‌లైన్లు పగలడంతో ఎక్కువగా చంద్రంపేట, జ్యోతినగర్, సంజీవయ్యనగర్, పాత బస్టాండ్, విద్యానగర్, గీతానగర్, గోపాల్‌నగర్, బీవైనగర్, శాంతినగర్, పద్మనగర్ తదితర వార్డుల్లో కలుషితం అవుతుంది. దీనిని తాగడం వల్ల పలువురు అతిసారం బారిన పడి ఇటీవల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు.రంగు మారిన నీరు అందని వార్డులు పురపాలక సంఘం పరిధిలోని ఏడు విలీన గ్రామాలు ఉండగా అందులో చిన్నబోనాల, పెద్దూరు, ఇప్పలపల్లి వార్డు ప్రజలకు తాగునీరు అందడం లేదు. దీంతో బావులు, బోర్లు ద్వారా అందిస్తున్నారు. కొన్ని చోట్ల నేరుగా మిషన్ భగీరథ పైప్‌ల నుంచి పాత ట్యాంక్‌లకు కనెక్షన్ ఇచ్చి అందజేస్తున్నారు.తాగునీటి నిర్వహణ కోసం ఏడాదికి కోటి రూపాయలు ఖర్చు చేస్తున్నారు. పట్టణంలో వార్డులకు అనుగుణంగా 53 మంది సిబ్బంది ఉండాలి. ప్రస్తుతం 15 మంది కొరత ఉన్నారు.చర్యలు తీసుకుంటాం సిరిసిల్ల పట్టణంలో ఎక్కడైనా లీకేజీ ఉంటే వెంటనే సరిచేస్తాం. ప్రజలకు నాణ్యమైన తాగు నీటిని అందజేస్తాం. విలీన గ్రామాల్లోని కొన్ని ప్రాంతాలకు నేరుగా మిషన్ భగీరథ నీరు వస్తుంది. అమృత్ పథకం ద్వారా పట్టణంలో మరికొన్ని చోట్ల కొత్త వాటర్ ట్యాంక్‌లు నిర్మిస్తాం.



## వందే భారత్ వచ్చేస్తోంది..



**పెద్దపల్లి, –నవభూమి:** రామగుండం రైల్వేస్టేషన్‌లో వందేభారత్ రైలుకు హోల్టింగ్ కల్పించారు. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు ఆదివారం నుంచి వందేభారత్ రైలు సేవలు మొదలు కానున్నాయి. నాగ్‌పూర్‌లో ఉదయం 5 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. మధ్యాహ్నం తిరిగి ఒంటిగంటకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి రాత్రి 7.13 గంటలకు నాగ్‌పూర్‌కు చేరుకుంటుందని రైల్వే డీఆర్‌యూసీసీ సభ్యుడు కె.వెంకటరమణ తెలిపారు. ఈ రైలు మహారాష్ట్రలోని సేవాగ్రమ్, చంద్రాపూర్, బల్లార్షా, తెలంగాణలోని రామగుండం, కాజీపేట స్టేషన్‌లలో మాత్రమే ఆగనుంది. రామగుండం రైల్వేస్టేషన్‌కు ఉదయం 9.08 గంటలకు చేరుకుంటుంది. దీంతో సికింద్రాబాద్‌కు కేవలం 2.13 గంటల్లోనే వెళ్లవచ్చు. ఒక్క మంగళవారం తప్ప వారంలో ఆరు రోజులు అందుబాటులో ఉంటుంది. పెద్దపల్లిపై చిన్నచూపు మన రాష్ట్రంలో కాగజ్‌నగర్, మంచిర్యాలతోపాటు పెద్దపల్లిలోనూ ఈ రైలుకు హోల్టింగ్ కల్పించాలనే డిమాండ్ ఉంది. ఉమ్మడి జిల్లావాసులకు నాగపూర్‌తో వ్యాపారపరమైన సంబంధాలున్నాయి. వ్యవసాయోత్పత్తుల విక్రయానికి పెద్దమార్కెట్‌గా పేరొందిన నాగపూర్‌కు ఇక్కడి వ్యాపారులు నిత్యం వెళ్తుంటారు. వందేభారత్ ద్వారా కేవలం నాలుగు గంటల్లోనే నాగపూర్‌కు చేరుకునే అవకాశముంది. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంతోపాటు పెద్దపల్లిలోనూ హోల్టింగ్ కల్పిస్తే ప్రయాణికులకు ప్రయోజనం దక్కేది. మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి బల్లార్షాల మధ్య కేవలం 14 కిలోమీటర్ల దూరమే ఉన్నప్పటికీ రెండుచోట్ల హోల్టింగ్‌లు కల్పించారు. రామగుండం, పెద్దపల్లిల మధ్య 17 కిలోమీటర్ల దూరమున్నా పెద్దపల్లిలో హోల్టింగ్ కల్పించలేదు. స్థానిక నాయకుల చొరవ తీసుకోకపోవడంతోనే హోల్టింగ్ రాలేదనే ప్రచారం జరుగుతోంది. పెద్దపల్లిలోనూ రైలు నిలిచేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## చెత్తే కదా అని పడేస్తే..

**కరీంనగర్ –నవభూమి:** చెత్త డబ్బా పక్కనే ఉన్నా చెత్తంతా రోడ్డుపై పడేసిన ప్రజలు ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, రామగుండం నగరపాలక సంస్థలతోపాటు పురపాలికల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినా కొంతమందికి పౌర స్పృహ లేకపోవడం అందరికీ సమస్యలు తెచ్చి పెడుతోంది. నగర, పురపాలికల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, కార్మికుల వేతనాలు, వాహనాల ఖర్చుల కోసం ఏటా రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నారు. వార్డులు, డివిజన్ల వారీగా కార్మికులు, స్వచ్ఛ ఆటోలు ఉన్నాయి. అయినప్పటికి కొందరు వాటిని వినియోగించుకోవడం లేదు. ప్లాస్టిక్ సీసాలు, పాలిథిన్ సంచులు వినియోగం తరవాత రోడ్లపై, మురుగు కాలువల్లో పడేస్తే అక్కడి నుంచి ఎక్కడికి వెళ్తాయనే పౌరస్పృహ కొందరికి లేకుండా పోతోంది. చెత్తను కాలువల్లో పడేస్తే మురుగు కాలువలు, మ్యాన్‌హోల్స్ మూసుకుపోయి నీరంతా వెనక్కి వచ్చి రహదారులపైకి చేరుతోంది. ఈ నెల మొదటి వారంలో కురిసిన వర్షాలకు పలు పట్టణాల్లో రహదారులపై నీరు నిలవడానికి కారణం ఈ వ్యర్థాలే. ప్రతీ పట్టణంలో కాలనీల్లో చెత్త సేకరించేందుకు స్వచ్ఛ ఆటోలు ఏర్పాటు చేసినా.. కొంతమంది స్పందించడం లేదు. రహదారుల పక్కన లేదంటే ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పడేస్తున్నారు. మురుగు కాలువలను కూడా ఇందుకు ఉపయోగించుకుంటున్నారు. బాధ్యత అనుకుంటేనే.. ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నా కొంతమంది ఆటోలకు ఇవ్వకుండా రహదారుల పక్కన, మురుగు కాలువల్లో పడేయడం మానేయాలి. రహదారుల పక్కన చేరిన చెత్త వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాధులు విజృంభిస్తాయి. వైద్యం కోసం వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చేరి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారితే అందరు ఇబ్బంది పడాల్సి వస్తుంది. వర్షాలు పడినప్పుడు నీరు ఎక్కువై ఇళ్లలోకి వస్తే వ్యాధుల వ్యాప్తికి కారణమవుతుందని తెలుసుకోవాలి. కరీంనగర్ నగరపాలిక అదనపు కమిషనర్ జె.సువార్త స్పందిస్తూ బయటికి వెళ్లినప్పుడు చెత్తాచెదారం వేయడానికి ఏర్పాటు చేసిన డబ్బాలను ఉపయోగించుకోవాలని అన్నారు. తాను డార్జిలింగ్ వెళ్లినప్పుడు అరటి తొక్క ఎక్కడ వేయాలో తెలియక చూస్తుండగా స్థానిక డ్రైవర్ కొద్ది దూరం తీసుకెళ్లి గల్లీలో ఉన్న చెత్త డబ్బాలో వేసి వచ్చారని, అక్కడ చెత్త రోడ్లపై కనిపించలేదని చెప్పారు. ఇలా బాధ్యతగా వ్యవహరిస్తేనే పరిశుభ్రత సాధ్యం అన్నారు.



# చేపపిల్లల విడుదలకు
# రంగం సిద్ధం

**బోయినపల్లి–నవభూమి:** చేప పిల్లలు మత్స్యకారులకు జీవనోపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జలాశయాలు, చెరువుల్లో ఏటా చేప పిల్లలను వదులుతుంది. జిల్లాలో ప్రస్తుత సంవత్సరంలో 1.40 కోట్ల చేప పిల్లలను వదలాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే టెండర్ ప్రక్రియలో జాప్యం వల్ల చేప పిల్లలను వదలడంలో ఆలస్యం జరుగుతోంది. ఇటీవల టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు ఒక ఏజెన్సీని ఎంపిక చేశారు. ఉన్నతాధికారుల ఆమోదం అనంతరం చేప పిల్లలను నీటి వనరుల్లో విడిచిపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సుమారు 116 మత్స్య పారిశ్రామిక సంఘాలు ఉన్నాయి. ఇందులో 8 వేల మంది పైగా సభ్యులున్నారు. చెరువుల్లో 35–40 ఎంఎం, జలాశయాల్లో 80–100 ఎంఎం బరువు ఉన్న రాహు, బంగారు తీగ, బొచ్చె రకం నెల రోజుల వయసున్న చేప పిల్లలను వదులుతున్నారు. జలాశయంలో నిర్ణీత కాలం అనంతరం చేపలు కిలో నుంచి 20 కిలోల బరువు పెరుగుతున్నాయి. స్థానిక మత్స్యకారులు తెప్పలపై జలాశయాల్లో చేపల వేట కొనసాగించి ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని మూడు జలాశయాలతోపాటు సుమారు 430 చెరువులు, కుంటల్లో 1.40 కోట్ల చేప పిల్లలను వదలాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వ నిర్ణయం కోసం అధికారులు వేచి చూడటం, టెండర్లకు ఏజెన్సీలు ముందుకు రాకపోవడంతో జాప్యం జరిగింది. ధర ఇలా... చెరువుల్లో వదులుతున్న 35–40 ఎంఎం చేప పిల్లలకు (లక్షకు) రూ.61,930, జలాశయాల్లో వదిలే 80–100 ఎంఎం చేప పిల్లలకు (లక్షకు) రూ.1,61,640 ప్రభుత్వం ధర నిర్ణయించింది. టెండరుకు అనుగుణంగా ధర పెరగడం గానీ, తగ్గడం గానీ ఉంటుంది. చేప పిల్లల పంపిణీ కోసం ఇటీవల మూడు ఏజెన్సీలు టెండర్లు దాఖలు చేశాయి. ఇందులో రెండు అర్హత సాధించాయి. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా ఏజెన్సీలకు చెందిన చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలను జిల్లా ఇన్‌ఛార్జి మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ (తహసీల్దారు) నరేశ్‌లతో కూడిన అధికారుల బృందం పరిశీలించింది. జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఉత్పత్తి కేంద్రంలో చేప పిల్లలు సరిపడా లేకపోవడం, ఇతర కారణాలతో అధికారులు దానిని తిరస్కరించారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని కేంద్రాన్ని ఎంపిక చేశారు. జిల్లాలో



జలాశయాలు రాజరాజేశ్వర, ఎగువమానేరు, అన్నపూర్ణ జలాశయాలు ఉన్నాయి. వీటితోపాటు జిల్లాలోని ఎంపిక చేసిన చెరువులు, కుంటల్లో విడిచిపెట్టనున్నారు. ఒప్పందం తరవాత సరఫరా ఉత్తర్వులు టెండర్‌కు అర్హత సాధించిన రెండు ఏజెన్సీలకు చెందిన చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలను తనిఖీ చేశాం. ఒకదాంట్లో చేప పిల్లలు సరిపడా లేకపోవడంతో తిరస్కరించాం. రామడుగులోని కేంద్రంలో సరిపడా ఉండటంతో నిబంధనలను అనుసరించి ఎంపిక చేశాం. ఎంపికైన ఏజెన్సీతో ఒప్పందం చేసుకొని సరఫరా ఉత్తర్వులు ఇస్తాం. వారం రోజుల్లో చేప పిల్లల పంపిణీ చేపట్టాలని భావిస్తున్నాం. అగ్రిమెంట్ అనంతరం మరోసారి చేప పిల్లలను పరిశీలిస్తాం.



# రహదారుల విస్తరణకు పచ్చజెండా

**గోదావరిఖని–నవభూమి:** పట్టణంలో విస్తరించనున్న రహదారి గోదావరిఖనిలోని ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు రామగుండం నగరపాలిక సిద్ధమైంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం గతంలోనే రహదారుల విస్తరణకు నగరపాలక అధికారులు మార్కింగ్ ఇచ్చినప్పటికీ స్థానికులు, పలువురు కార్పొరేటర్ల వినతులతో ఆగిపోయింది. తాజాగా టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు రూ.100 కోట్లతో విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండరు ప్రక్రియ పూర్తయింది. ఆయా రహదారులను విస్తరించాక నిర్మాణం చేపట్టేలా బుధవారం నిర్వహించిన రామగుండం నగరపాలకవర్గ సమావేశంలో తీర్మాణించారు. విస్తరణకు ప్రతిపాదించిన ఆరు రహదారులు నిత్యం రద్దీగా ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రహదారుల విస్తరణతో వారి ఇబ్బందులు తొలగనున్నాయి. స్థానిక అవసరాల మేరకు.. ఖనిలోని ఆరు రహదారులతో పాటు రీగల్ షూమార్ట్ కూడలి విస్తరణ.. అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలతో 'రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్'ను అధికారులు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఆయా రోడ్ల వెడల్పును పరిశీలించడంతో పాటు ఏ మేరకు విస్తరించాలనే దానిపై అన్ని వర్గాల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. మాస్టర్ ప్లాన్‌లో ఆయా రోడ్ల వెడల్పు ఎక్కువగా ఉన్నప్పటికీ స్థానిక అవసరాలు, ఇరువైపుల ఉన్నవారి పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ముందుగా ఆయా దారులపై ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నారు. ఆ తరువాతే రహదారి ప్రస్తుత వెడల్పు, ఎంత మేరకు విస్తరణ చేపట్టాలనే విషయంలో రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ రూపొందించి ముందుకు సాగే అవకాశం ఉంది. ఎక్కడెక్కడంటే.. పాత అశోక్ థియేటర్ నుంచి స్వతంత్రచౌక్ ప్రధాన రహదారి వరకు మార్కండేయకాలనీ గణేష్‌నగర్ బోర్డు నుంచి లక్ష్మీనగర్ ప్రధాన రహదారి వరకు రీగల్ షూమార్ట్ నుంచి బాలాజీ మిఠాయి దుకాణం వరకు లక్ష్మీనగర్ ప్రధాన రహదారిలోని రాజేశ్‌శర్మ ఇంటి నుంచి బాలాజీ మిఠాయి దుకాణం వరకు కళ్యాన్‌నగర్ ప్రధాన రహదారి నుంచి ప్రాఫిట్ షూమార్ట్ వరకు స్వతంత్రచౌక్ నుంచి మున్సిపల్ పాత కార్యాలయం వరకు రీగల్ షూమార్ట్ కూడలి విస్తరణ, అభివృద్ధి. మొదట ఆక్రమణల తొలగింపు సీహెచ్.శ్రీకాంత్, రామగుండం నగరపాలక కమిషనర్ రహదారుల విస్తరణలో భాగంగా మొదట రోడ్లలో ఆక్రమణలను తొలగించడంపై దృష్టి పెట్టాం. త్వరలోనే ఆ పనులు మొదలు పెడతాం. మరోవైపు రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ కూడా రూపొందిస్తున్నాం. మొత్తం ఆక్రమణలు తొలగించాకే రోడ్డు విస్తరణ పనులు మొదలు పెడతాం. అనంతరం రోడ్ల నిర్మాణం చేపడతాం.

